






ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

## మన ఊరు మన చరిత్ర అవగాహన కార్యక్రమం

**మంథని రూరల్, నవంబర్ 18 (ప్రభన్యూస్):** మన ఊరు- మన చరిత్ర అవగాహన కార్యక్రమం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. శుక్రవారం మంథని మండలంలోని మల్లెపల్లి గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎండి తాహే ర్ హుస్సేన్ అధ్యక్షతన మన ఊరు- మన చరిత్ర అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి సుబ్బారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర, సాంస్కృతి, సాంప్రదాయాలు, ఆర్థిక, రాజకీయ అంశాల పైన విద్యార్థులకు ఖచ్చితంగా అవగాహన అవసరమన్నారు. ప్రిన్సిపల్ ఎండి తాహెర్ హుస్సేన్ మాట్లాడుతూ మన ఊరు మన చరిత్ర కార్యక్రమంపైన విద్యార్థులకు గ్రేడ్ పాయింట్స్ ఉంటాయని అందరూ పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు భారత్, కృష్ణ అమర్ నాథ్, పర్షయ్య, లక్ష్మీనారాయణ, ముకుందం, సుదర్శన్, మానస, రజిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ సుబ్బారావు

